నేటి దినపత్రిక
# సూర్య
గురువారం 21
డిసెంబర్ 2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు







## ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం జరగలేదు

### - మంత్రి కాకాని.



**పొదలకూరు మేజర్ న్యూస్..**ఏ రాష్ట్రంలో కూడా ఇంత అభివృద్ధి జరగలేదని మంత్రి కాకాని బుధవారం పేర్కొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సంపూర్ణంగా

మిగతా 2లో




# ఉన్నతపాఠశాలలో ఆకర్షణీయంగా సైన్స్‌ఫేర్







**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయిని సి. హెచ్.అనంతలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి సైన్స్‌ఫేర్ నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలమేరకు ఈకార్యక్రమం నిర్వహించగా అతిధిగా ఈ పాఠశాల పేరెంట్స్‌కమిటి చైర్మెన్, మండల జెవివి అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున పాల్గొన్నారు. విద్యార్థులు తమ మేధాసంపత్తితో ఉపాధ్యాయుల సూచనలతో అనేక ప్రయోగాల నమూనాలను రూపొందించి ప్రదర్శించారు. ఆ ప్రదర్శనలను ఒంటేరు మల్లికార్జున, ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు తిలకించారు. నిశితంగా పరిశీలించి కొంగ్రొత్త నమూనాలను రూపొందించిన విద్యార్థినీ,విద్యార్థులను వారు అభినందించారు. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు కావాలని వారు ఆకాంక్షించారు. తొలుత సైన్స్‌పితామహుడు డాక్టర్ సి.వి.రామన్ చిత్రపటానికి వారు పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం జరగలేదు- మంత్రి కాకాని.



అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. జనవరి నుంచి చెప్పిన మాట ప్రకారం 3000 రూపాయలు పింఛన్లు, నాలుగో విడత వైయస్సార్ ఆసరా, చేయూత పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 25 లక్షలకు పెంచి నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందిస్తున్నట్లు చెప్పారు. మనదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు జరగడంలేదని, పేదలకు మంచి చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. అలాగే ప్రజలకు అవసరమైన సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, సాగు, తాగునీటి సౌకర్యం కల్పించామని, మట్టి రోడ్డు లేకుండా పూర్తిగా సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కార మార్గం చూపించామన్నారు. పొదలకూరు పట్టణంలో తనకంటే ముందు అనేకమంది శాసనసభ్యులుగా పని చేశారని, వారందరి కంటే కూడా అధికంగా తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఏం కావాలో అన్ని అడిగి మరీ చేస్తున్నామని, సుదీర్ఘకాలంగా విద్యుత్ లైన్లతో పొదలకూరు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇల్లు నిర్మించుకోవాలన్నా విద్యుత్ లైన్లు అడ్డుగా ఉన్నాయని, లైను మార్చుకోవాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని అని, ఈ డబ్బులను పొదలకూరు పంచాయతీ భరించే పరిస్థితి లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యుత్ లైన్ల మార్పిడికి 80 లక్షలు మంజూరు చేయించి పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు.

అలాగే పొదలకూరుకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నూతన పైపులైన్లు నిర్మిస్తున్నామని చెప్పారు.

పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చమని, ఏ ఒక్క సమస్య పెండింగ్లో లేకుండా ప్రజలు కోరుకున్న అన్ని పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధికి పెద్దపెట వేస్తూ జన రంజక పాలన అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ కూడా జరిగిన సంక్షేమం, అభివృద్ధి పనులపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని, గతానికి ఇప్పటికీ తేడా గమనించాలని ఆయన సూచించారు. మీ కుటుంబంలో మంచి జరిగితే నన్ను ఆశీర్వదించండి అని అడిగిన ఏకైక ముఖ్యమంత్రి కూడా జగన్మోహన్ రెడ్డి అని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆశీస్సులను ముఖ్యమంత్రికి అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తెనాలి నిర్మలమ్మ, విద్యుత్ శాఖ ఎస్ ఈ విజయన్, ఎంపీడీవో నగేష్ కుమారి, తాసిల్దార్ వీర వసంత కుమార్, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మలుపులవద్ద ఆందోళనకరంగా చెట్లు

### -ఆందోళనకరంగా వాహనకారులు

### -స్పందించని అధికారులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు సోమశిల మార్గంలో రహదారి మలుపుల వద్ద చెట్లు ఆందోళనకరంగా ఉన్నాయని వాహనకారులు వాపోతున్నారు. రోడ్డుకిరువైపులా చెట్లు బాగా పెరిగి ఉన్నందున మలుపుల వద్ద ఎదురు వచ్చే వాహనాలు కన్పించకుండా అకస్మాత్తుగా వస్తుంటాయని, దాంతో ప్రమాదాలు జరుగుతుంటాయని వాహనకారులు ,ప్రధానంగా ద్విచక్రవాహనకారులు చెబుతున్నారని జనాలు వాపోతున్నా, పత్రికలు ఘోషిస్తున్నా అధికారులు మాత్రం ఏమాత్రం స్పందించకుండా నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అడుగడుగునా రోడ్డుకు సగానికి చెట్లు కమ్ముకొని ఆందోళనకరంగా ఉన్నాయి. ఎదురెదురు వాహనాలు వచ్చినపుడు తీవ్రంగా ఇబ్బందిపడడంతోపాటు ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది.ఇలాంటి సమస్యలను గురించి సంబంధిత అధికారులు పట్టించకునే పరిస్థితి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని వాహనకారులు ఆవేదనతో చెబుతున్నారని, రోడ్డుకు ఇరువైపులా పెరిగే చెట్లను తరచూ తొలగించాలని, మలుపుల వద్ద వెంటనే వాటి కొమ్మలు కొట్టి ప్రమాదకర పరిస్థితులను తప్పించాలని వాహనకారులు కోరుతున్నారని ఇటీవల మేజర్‌న్యూస్ ప్రకటించి తద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఏమాత్రం ఫలితం లేకపోతుందని, ఎవరూ స్పందించడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలాంటి సమస్యలు కూడా ఎవరో ఒకరు చెప్పేంతవరకు అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదా అని పలువురు వాహనకారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులైనా స్పందించాలని సర్వత్రాకోరుతున్నారు.

## చోరీకిగురైన ఫోన్‌ను బాధితుడికి అందజేసిన పోలీస్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో బుధవారం పట్టపగలే చోరీకి గురైన ఒక మొబైల్‌ఫోన్‌ను చోరకుడు జారవిడుచుకోగా కనిపెట్టిన అక్కడే ఉన్న కానిస్టేబుల్‌మొగల్ షరీఫబేగ్ స్వాధీనం చేసుకొని బాధితుడి వివరాలు సేకరించి అందజేశారు. స్థానిక మున్సిపల్ బస్టాండు వద్ద ఆరవేడుకు చెందిన అంకయ్య తన ఆటోలో తన మొబైల్‌ఫోన్ ఉంచగా గుర్తుతెలియని వ్యక్తులు ఆఫోన్‌ను దొంగిలించి మోటర్‌సైకిల్‌పై వేగంగా వెళుతుండగా స్థానిక సోమశిల రోడ్డు సెంటర్‌లో ఆఫోన్ జారిక్రిందపడడంతో వారు వెనుదిరగకుండా వెళ్ళిపోసాగారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ షరీఫ్‌బేగ్ వెంటనే ఆఫోన్‌ను స్వాధీనం చేసుకొని మోటర్‌సైకిల్‌పై వెళ్ళేవారు జారవిడుచుకొని గమనించకుండా వెళ్ళారని భావించి ఆఫోన్‌ద్వారా కొందరికి ఫోన్ చేశారు. ఆఫోన్ ఆరవేడుకు చెందిన అంకయ్యదిగా గుర్తించి బాధితుడికి వారి ద్వారా సమాచామివ్వగా అంకయ్య వచ్చి ఆనవాళ్ళు చెప్పడంతో ఆఫోన్‌ను ఇచ్చేశారు. కినిస్టేబుల్‌కు అంకయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్-

## ప్రిన్సిపల్ ఎస్ఎం. రెహమాన్





**సీతారామపురం మేజర్ న్యూస్** ఆదర్శ పాఠశాలలో బుధవారం నాడు విద్య కమిషనర్ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు ఘనంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎం రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న మండల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ జరుగుతుందని పాఠశాలల్లో ఎంపికైన సైన్స్ నమూనాలను మండల స్థాయిలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి నూతన పరికరాలను కనుగొనే విధంగా ముందుకు పోవాలని తెలిపారు. అబ్దుల్ కలాం, సర్ సివి రామన్, ఐన్ స్టీన్, శ్రీనివాస రామానుజన్, లాంటి ఎందరో శాస్త్రవేత్తలు ఒకప్పటి విద్యార్థులే అన్న విషయాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీని కొంచెం కొంచెం దాచుకొని, తమ సైన్సు ఉపాధ్యాయని ఉపాధ్యాయులతో సంప్రదించి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా చేసే పరికరాలను కనుగొనాలని తెలిపారు. భావితరాలకు సైన్స్ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పేలా ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పాటుపడాలని తెలిపారు. ఏదైనా సాధిస్తేనే చరిత్రలో పేరు సువర్ణ అక్షరాలతో రాస్తారని అది విద్యార్థి దశ నుంచే తెలుసుకొని ముందుకు సాగాలని తెలిపారు. విద్యార్థులు పోటీ ప్రపంచం లో రాకెట్ కంటే వేగంగా దూసుకుని పోయే విధంగా తమ మేధస్సుకు పదును పెట్టాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన నమూనాలను ఉపాధ్యాయ బృందం పరిశీలించి విద్యార్థి ని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సైన్స్ ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన

## మల్లికార్జున కుటుంబానికి ఆర్థిక సహాయం



**మేజర్ న్యూస్ కలిగిరి** కలిగిరి మండల కేంద్రంలో కర్ణం మల్లికార్జున అనారోగ్య సమస్యతో బాధపడుతూ మరణించిన విషయమును స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ తెలుపగా వెంటనే స్పందించిన కాకర్ల సురేష్ తక్షణ ఆర్థిక సహాయం అందించటం జరిగినది.

## బాధితులకు నిత్యవసర

## సరుకులు పంపిణీ.

**విడవలూరు మేజర్ న్యూస్.** తుఫాను కారణంగా నష్టపోయిన మండలంలోని రామచంద్రపురం గిరిజన బాధిత కుటుంబాలకు బుధవారం అసోసియేషన్ ఫర్ ది రూరల్ డెవలప్మెంట్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చం గారి తిరుపతి విడవలూరు ఎంపిడివో శ్రీనివాసులు మరియు ఏ.ఆర్.డి ప్రతినిధులు, పాల్గొన్నారు

# చాకలి కొండలో పశువిజ్ఞాన బడి కార్యక్రమం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం చాకలకొండ పశు వైద్య కేంద్రం పరిధిలోని రైతు బరోసా కేంద్రంనందు డా. కొమ్మి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పశు పోషకులకు పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంనంధు రైతులకు పశువులలో వచ్చే గర్భ కోశ సమస్యల మరియు చికిత్స, తీసుకొనవలసిన జాగ్రత్తలు మరియు పశు కిసాన్ క్రెడిట్ కార్డ్స్,1962 అంబులెన్స్ సేవలు, జీవాలకూ పారుడు రోగ నివారణకు టీకాలు గురించి, రైతు బరోసా కేంద్రం ద్వారా ఇచ్చే ఆరోగ్యసంరక్షణ కార్డులు పంపిణీ గురించీ వివరించటం జరిగింది. అలాగె విర్బాక్, ఇంటాస్ మరియు ఇండియన్ హెర్బ్ కంపెనీ, డాక్టర్ ఫార్మసీ కంపెనీ వారు ఇచ్చిన మంధులను ఉచితముగా అందజేశారుఈ కార్యక్రమంలో ఊటుకురు %=దీఖ% పశు సహాయకులు మహేశ్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు

# రోడ్డంతా గుంతలు ఇలా..! ప్రయాణం సాగేదెలా..!!

## గుంతలయమైన రోడ్డుకు మరమ్మత్తులు

## చేపట్టండి: అరవపాలెం గ్రామస్థులు



**చిట్టమూరు మేజర్ న్యూస్** అసలే అతుకులు,గతుకుల రోడ్డు. దీనికి తోడు ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు పొంగి ప్రవహించడంతో గతుకుల రోడ్డు కాస్త గుంతలు రోడ్డుగా మారింది. వాహనదారులు నిత్యం రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటూ,తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఫోటోలో రోడ్డును చూస్తే పరిస్థితి ఇట్టే అర్థమవుతుంది. చిట్టమూరు మండలం గున్నాగుంట పాఠశాల నుండి అరవపాలెం వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు దుస్థితి ఇది. అరవపాలెం పరిసర గ్రామాలకు చెందిన పలువురు పరిశ్రమలలో పనిచేసే కార్మికులు,విద్యార్థులు,రైతులు, సచివాలయ సిబ్బంది వందలాదిమంది నిత్యం ఈ రోడ్డు మార్గం ద్వారా ప్రయాణం సాగిస్తుంటారు. గత వారం రోజులుగా పరిశ్రమలు, పాఠశాలలకు వెళ్లే బస్సులు రాకపోవడంతో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పలువురు తెలిపారు. బస్సు సౌకర్యం లేని తమ గ్రామాలకు సొంత వాహనాల్లో రాకపోకలు సాగించే వారు సైతం గుంతల రోడ్డులో ప్రయాణం నరకంగా మారడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.
ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ప్రయాణానికి మరిన్ని కష్టాలు ఎదుర్కొంటున్నామన్నారు. రాత్రి సమయాల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. బుధవారం అంగన్వాడి సరుకులు తీసుకొచ్చిన వ్యాన్ గుంతల మయమైన రోడ్డు కారణంగా బోల్తా పడి నష్టం వాటిల్లిందని తెలిపారు. అధికారులు స్పందించి ఆర్ అండ్ బి రోడ్డుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టి, ప్రయాణానికి అనువుగా తీర్చిదిద్దాలని అరవపాలెం సచివాలయం కన్వీనర్ పెళ్లూరు కరుణాకర్ రెడ్డి,స్థానికులు పలువురు కోరారు.

# వైసిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులుగా మౌలాలి

## ప్రజా సేవలో ఉన్నందుకే పదవి

## మేకపాటి కుటుంబానికి అభినందనలు

## తెలిపిన ముస్లిం సోదరులు



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని అల్లంపాడు గ్రామానికి చెందిన షేక్ మౌలాలిని వైసిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు మేకపాటి కుటుంబానికి ముస్లిం సోదరులు అభినందనలు తెలిపారు. ఎంతో కాలంగా వైసీపీ పార్టీని కనిపెట్టుకొని ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు ఆయనకు ముస్లిం మైనార్టీ తరఫున జిల్లా అధ్యక్షులుగా నియమించిన మేకపాటి కుటుంబానికి ముస్లిం సోదరులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మాజీ నెల్లూరు పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి చేతుల మీదగా అభినందనలు అందుకున్నారు. అల్లంపాడు పంచాయతీ పరిధిలోనే కాకుండా మండలంలో ఎటు చూసినా ముస్లిం మైనార్టీలకు సంబంధించి ఈ పదవిని అప్పచెప్పారు. మాజీ నెల్లూరు పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి లకు అభినందనలు తెలియజేశారు. అంతేకాకుండా తమ వంతు వైసీపీ పార్టీకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫలితంగా మండల వైసీపీ కన్వీనర్ బొర్రా వెంకట సుబ్బారెడ్డి మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు భీమవరం సొసైటీ ప్రెసిడెంట్ సోమల మాధవరెడ్డి మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి లు అభినందనలు తెలియజేశారు.

## రైతులకు ఆర్బికే లలో యూరియా లభ్యం... ఏ డి ఏ

## నాగార్జునసాగర్

**దక్కిలి మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులకు గ్రామ సచివాలయాల రైతు భరోసా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని వెంకటగిరి సహాయ వ్యవసాయ సంచాలకు రైతులకు ఒక ప్రకటన తెలియజేశారు. బుధవారం నాగవోలు రైతు భరోసా కేంద్రాలలో రైతులకు యూరియాను



పంపిణీ చేశారు, యూరియా బస్తా ధర 270 రూపాయలుకు రైతులకు అందించుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి విజయభారతి తెలిపారు. అవకాశాన్ని మండలంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సూర్య

గురువారం21 డిసెంబర్2023

## . భిక్షాటనతో అంగన్‌వాడీల నిరసన -నామమాత్రంగా అంగన్‌వాడీకేంద్రాల నిర్వహణ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హల్ప్పుర్స్‌యూనియన్ ఆధ్వర్యంలో సాగిస్తున్న నిరవధికసమ్మెలో భాగంగా బుధవారం వారంతా పట్టణంలో భిక్షాటనగావించి వినూత్నంగా నిరసన తెలిపారు. యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, కార్యకర్తలు, సంఘీభావంగా ఉన్న సిపిఎం, సిఐటియు,తదితర సంఘాల నాయకులు స్థానిక మున్సిపల్ బస్టాండు వద్ద డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నుండి పట్టణ ప్రధాన రహదారిపై ఇరువైపులా దుకాణాలవద్ద, నివాసాల వద్ద వారు భిక్షాటన గావించారు. కాగా వారు 8రోజులుగా నిరవధికంగా సమ్మె చేస్తుండగా ప్రభుత్వం ప్రత్యామ్నాయం అంటూ సచివాలయాల ఉద్యోగులను నియమించగా వారు ఆయా కేంద్రాలను తెరిచి అక్కడే కూర్చున్నారుతప్ప ఎలాంటి సేవలందించకుండా నామమాత్రం నిర్వహించారు. ఆత్మకూరులో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను గునపాల ప్రయోగంతో విఆర్వోలు, సచివాలయాల సిబ్బంది, వాలెంటీర్లద్వారా పగులగొట్టించి కేంద్రాల నిర్వహణకు శ్రీకారం చుట్టిన విషయం, పలుచోట్ల అక్కడి జనాలు అడ్డుకోసాగారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ కేంద్రాల తాళాలను పగులగొట్టారంటూ పోలీసులకు ఫిర్యాదులు చేయడం తెల్సిందే. సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గత మంగళవారం నుండి నిరవధిక సమ్మెకు దిగారు. అందులోబాగంగా ఆత్మకూరులో కూడా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె బుధవారానికి 9వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ప్రతిరోజూ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట బైఠాయించడం, మోకాళ్ళపై నిలబడడం, నల్లచీరలు ధరించడం, భారీ ప్రదర్శన నిర్వహించడం, ఆర్డీవో కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించడం, వంటావార్పు నిర్వహించడం తదితర వినూత్న నిరసనలు తెలుపగా బుధవారం భిక్షాటనతో నిరసన తెలిపారు. వారి సమ్మెకు తెలుగుదేశం, సిపిఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీలు, వివిద ఉద్యోగు,ఉపాధ్యాయ,ప్రజాసంఘాలు మద్దతిస్తున్నారు.కానీ రెండుదపాలు చర్చలు జరిపిన ప్రభుత్వం వారి న్యాయమన ప్రధాన కోర్కెలను ఆమోదించేందుకు ససేమిరా అంటూ మొక్కుబడిగా నామమాత్రపు డిమాండ్లు మూడింటిని ఆమోదిస్తామనడం, అందుకు యూనియన్ల నేతలు అంగీకరించకపోవడం జరిగింది. ఈనాలుగున్నరేళ్ళుగా పలు ఆందోళనలు చేసినా తమ సమస్యలను పట్టించుకోనందున అనివార్యమై నిరవధికసమ్మెకు దిగామని, కానీ ముఖ్యమంత్రి మొండిగా వ్యవహరిస్తుండగా తాము సమ్మెను కొనసాగిస్తూ 9రోజులుగా విధులకు హాజరుకావడం లేదన్నారు. మరి ఎన్నిరోజులు ప్రభుత్వం భీష్మించుకుంటుందో, అంగన్‌వాడీలు సమ్మెను ఎన్నిరోజులు కొనసాగించాల్సి ఉందో, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు ఎన్నిరోజులు కేంద్రాలను నిర్వహించగలరో, ఎప్పటికి అంగన్‌వాడీలపట్ల ప్రభుత్వం దిగివచ్చి కనికరిస్తుందో అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

# ఘనంగా టిఎంఆర్ డైరెక్టర్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలు.



### పేదలకు దుప్పట్లు పంపిణీ.

**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం కొత్తగుంటలోని టియంఆర్ అధినేత మనోహర్ రెడ్డి సతీమణి,విద్యాసంస్థల డైరెక్టర్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విజయలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకుని పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు.పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి,పూలమాలలు,శాలువాలతో విజయలక్ష్మిని సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.గత పది సంవత్సరాలుగా ఏటా టిఎంఆర్ డైరెక్టర్ విజయలక్ష్మి పుట్టినరోజున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా మండలంలోని రాఘవేంద్రపురం,గొల్లలనట్టు, ఎల్లూరు గ్రామాలకు చెందిన 150 మంది గిరిజనులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం విచ్చేసిన వృద్ధులకు,పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వీట్లు,కేకు,మిఠాయిలు పంచిపెట్టారు. చిన్నారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎంఆర్ అధినేత మనోహర్ రెడ్డి, ప్రిన్సిపల్ రహంతుల్లా,మేనేజర్ ఆశా శ్రీనివాసులు, ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది పలువురు ఉన్నారు.

# మత్స్యకారుల తో ఆత్మీయ సమావేశ నిర్వహణ-సిటీ ఎమ్మెల్యే అనిల్



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని మూలాపేట నందు గల జంగమ భవన్ నందు నగర నియోజకవర్గానికి చెందిన మత్స్యకారులతో నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్‌కుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూమత్స్యకారులకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మన జిల్లాకు చైర్మన్ పదవి ఇచ్చారని, ఇంకా మంచి పదవి అందిస్తారని ఆశిస్తున్నానన్నారు. మత్స్యకారులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా వుంటుందని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని 2024లో మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునే విధంగా మత్స్యకారులందరూ ఆలోచన చేసి దీవెనలందించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫ్కాఫ్ ఛైర్మన్ కొండూరు అనీల్‌బాబు, డిప్యూటీ మేయర్ ఎండి.ఖలీల్‌అహ్మద్, జంగమ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ వావిలేటి ప్రసన్న, మత్స్యకార మార్కెట్ సొసైటీ నగర అధ్యక్షురాలు పిల్లిమిట్ల అరుణమ్మ, వైఎస్ఆర్‌సిపి నాయకులు మానికల సునీల్, నూనె ప్రసాద్, శివకుమార్, అరుణమ్మ నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు చాట్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైసిపియువజనసంఘ ప్రధానకార్యదర్శిగా వినయ్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణానికి చెందిన వైసిపి యువనేత నోటి వినయ్‌కుమార్‌రెడ్డి నెల్లూరు జిల్లా వైసిపి యువజనవిభాగ ప్రధానకార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు అధిష్టానం నుండి మంగళవారమే ఉత్తర్వులు వెలువడ్డాయి. పట్టణంలో ఆరవ వార్డు వైసిపి కన్వీనర్‌గా కొనసాగుతున్న వినయ్‌కుమార్‌రెడ్డి ఆదినుండి వైసిపిలో ఉంటూ అత్యంత చురుగ్గా వ్యవహరిస్తుంటారు. ఆయన తల్లి నోటి విజయజ్యోతి ఆరవవార్డు మున్సిపల్ కౌన్సిలర్‌గా వ్యవహరిస్తుండగా ఆమె విజయం వినయ్‌కుమార్‌రెడ్డి కృషి ఫలితమే. వినయ్‌కుమార్‌రెడ్డి అత్యంత వివాదరహితుడు, అత్యంత సౌమ్యుడు కాగా ఆయన పార్టీ కార్యక్రమాల నిర్వహణలో అత్యంత చురుగ్గా ఉంటూ పార్టీపట్ల అభిమానం, నేతలపట్ల గౌరవభావం, కార్యక్రమాల నిర్వహణపట్ల అంకితభావం కలిగిన యువనాయకుడుగా వ్యవహరిస్తుంటారు. ఆయన వైసిపి యువజనవిభాగంలో జిల్లా ప్రధానకార్యదర్శిగా నియమితులుకావడం పట్ల పట్టణంలో, మున్సిపల్ పరిధిలో, మండలవ్యాప్తంగా వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. నాడు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డికి, నేడు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అత్యంత విధేయుడుగా, ప్రీతిపాత్రుడుగా వ్యవహరించే వినయ్‌కుమార్ రెడ్డి వారి



ఎన్నికల్లో తన శాయశక్తులా వారి విజయం కోసం శ్రమించారు. వినయ్‌కుమార్‌ను గుర్తించిన శాసనసభ్యులు వైసిపి జిల్లా యువజనవిభాగంలో కీలకపదవిని కట్టబెట్టారు. వినయ్‌కుమార్‌రెడ్డిని విక్రమ్‌రెడ్డి అభినందించగా విక్రమ్‌రెడ్డికి వినయ్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వినయ్‌కుమార్‌రెడ్డి రాజకీయంగా పురోభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులను అలంకరించాలని, ప్రజాప్రతినిధిగా ఎదగాలని వైసిపి శ్రేణులు ఆకాంక్షించారు.

# మురికినీటి కాలువలతో విషజ్వారాల బెడద

## నిరసనకు దిగిన జనాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని 17,18వార్డుల పరిధిలో మురుగునీటి కాలువల వలన తామంతా విషజ్వారాలబారిన పడుతూ నానా అవస్థలు పడుతున్నామని, మున్సిపల్ అధికారులు దోమలనివారణకు ఎలాంటి చర్యలు తీసుకోలేదంటూ ఆ ప్రాంతాల జ్వరపీడిత చిన్నారులు, వారి కుటుంబసభ్యులు బుధవారం రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. కాలువల్లో మురుగువలన దోమలు పెచ్చుపెరిగి పలువురు చిన్నారులకు మలేరియా, డెంగ్యు తదితర విషజ్వరాలు సోకగా వేలకువేలు వెచ్చించి నయం చేయించుకుంటున్నారు. వారంతా ఆయా హాస్పిటల్స్ స్లిప్పులు చూపుతా నిరసనకు దిగారు. మురుగునీటి దుర్వాసనతో దోమలబెడద తీవ్రమైందని, దాదాపు తమ ప్రాంతంలో 15మంది



విషజ్వరాలబారినపడ్డారని వారు తెలిపారు. మళ్ళీ రాష్ట్రంలో కరోనా వ్యాప్తిచెందుతున్న పరిస్థితిలో తామంతా ఆందోళనకు గురవుతున్నామని, ప్రజారోగ్యపరిరక్షణ బాధ్యతగా మున్సిపాలకులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని వారు ముక్తకంఠంతో కోరారు.

## అత్యధిక గ్రామీణాభివృద్ధి కేంద్రప్రభుత్వ నిధులతోనే

## -వికసిత్‌భారత్‌లో బిజెపినేత "కంది"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో జరిగే అభివృద్ధిలో అధికశాతం కేంద్రప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని, ప్రధానమంత్రి నరేంద్రమోడి అత్యధికంగా నిధులు కేటాయిస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం నారంపేటలో సర్పంచ్ కంచర్ల మాధవి అధ్యక్షతన బుధవారం ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో సచివాలయ స్థాయి వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రధానమంత్రి సందేశాన్ని మండలపరిషత్ పాలనాధికారి కె.శ్రీనివాసరావు చదివి విన్పించారు. అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఆయుష్మాన్‌భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఉజ్వలయోజన పథకం ద్వారా వంటగ్యాస్‌కనెక్షన్లు , నూతన సంవత్సర క్యాలెండర్లు, కేంద్రప్రభుత్వసంక్షేమపథకాల వివరాల బుక్‌లెట్లు ఈసందర్భంగా పంపిణీ చేశారు. కార్యక్రమ లక్ష్యం గురించి ఎండివో ఐజాక్‌ప్రవీణ్ వివరించారు. పలువర్గాల సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గురించి ఆయన వివరించారు. ఈసందర్భంగా బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి ప్రసంగిస్తూ గ్రామాల్లో ఇంటింటా కొళాయిలు, సిమెంటురోడ్లు, ఎల్‌యిడి బల్బులు, తదితరాలన్నింటికి కేంద్రప్రభుత్వం నిధులు విడుదలచేస్తుందన్నారు. పేదప్రజల సంక్షేమం కోసం నరేంద్రమోడీ అహర్నిశలు నిరంతరకృషి సాగిస్తున్నారన్నారు.అత్యంత దూరదృష్టితో ఆయన సంక్షేమపథకాలు రూపొందించి అమలుచేస్తూ పాలన సాగిస్తున్నారని,అనేక సంస్కరణల ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్గించారని మల్లికార్జునరెడ్డి వివరించారు. గ్రామీణస్థాయి ప్రజాసమస్యలను గుర్తెరిగి ఆయా సమస్యలపరిష్కారానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నారని, పేదలకు ఇళ్ళు, జాతీయరహదారులు, ఆయుష్మాన్‌భారత్‌ఆరోగ్యపథకం, వంటగ్యాస్‌కనెక్షన్లు, ఉపాధిహామీ పథకంద్వారా పేదలకు ఉపాధి, గ్రామీణప్రాంతాల అభివృద్ధి, మౌళికవసతులకల్పన, అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సరఫరా, పేదమహిళల ఆత్మగౌరవ పరిరక్షణకు స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, రైతన్నలకు పెట్టుబడి సాయంగా ప్రధానమంత్రి కిసాన్‌యోజనద్వారా ఏడాదికి ఆరువేల రూపాయల ఆర్థికసాయం తదితర అనేకానేక కార్యక్రమాలు అమలుచేస్తున్నారని, ఇలాంటి ప్రధానమంత్రి భారతదేశానికి పాలన అందిస్తుండడం ప్రజల అదృష్టమని, మరోదపా ప్రజలు ఆయనను ఆదరించాలని, ఆశీర్వదించాలని, రానున్న ఎన్నికల్లో పట్టంగట్టాలని మల్లికార్జునరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కంచర్ల శ్రీహరినాయుడు, మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు, ఎంయివో షేక్ నజీర్‌బాషా,ఆర్‌డబ్ల్యుఎస్ ఏయి నయోమి, వైకెపి ఏపిఎం వెంకమ్మ, ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో ఎం.శిరీషా, మహిమలూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అనూషా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, రెండు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్కచెల్లెళ్ళను రోడ్డెక్కించడం తగునన్నా...జగనన్నా....





## -ఉసురు తప్పదన్నా....

## - వైసిపి రెబల్ కౌన్సిలర్

## "సూరా"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అంగన్‌వాడీకేంద్రాల్లో పనిచేసే 5లక్షల మంది అక్కచెల్లెళ్ళను రోడ్డెక్కించడం తగునా జగనన్నా, ఇచ్చిన మాట తప్పడం సబబుకాదన్నా, వారి ఉసురు తప్పదన్నా అంటూ ఆత్మకూరు మున్సిపల్ వైసిపి రెబల్ కౌన్సిలర్, నియోజకవర్గ ప్రవేటుటీచర్స్‌అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సూరా భాస్కరరెడ్డి తనదైన శైలిలో ముఖ్యమంత్రిపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల న్యాయమైన కోర్కెల విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మొండిగా వ్యవహరిస్తుండడం బాధాకరంగా ఉందన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతమంగళవారం నుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె బుధవారానికి 9వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీలకు సంఘీభావంగా పాల్గొన్న సూరా భాస్కరరెడ్డి ప్రసంగించారు. న్యాయమైన డిమాండ్లను వెంటనే ఆమోదించాలని ఆయనకోరారు. అంగన్‌వాడీలు సమాజంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు విశేషసేవలందిస్తుండగా వారికి కనీసవేతనాలు చెల్లించకపోవడం విచారకరమని, న్యాయమైన తమకోర్కెలు ఆమోదించాలని కోరితే చర్చలంటూ పిలిచిన పాలకులు తమ న్యాయమైన కోర్కెలను ఆమోదించడకుండా నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని, అదీగాక అంగన్‌వాడీకేంద్రాల తాళాలు పగులగొట్టించి విఆర్వోలు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బందితో కేంద్రాలను నిర్వహించడం అత్యంత దారుణంగా ఉందని, న్యాయమైన తమ కోర్కెల సాధనకు శాంతియుతంగా తమ హక్కుగా వారు ఉద్యమం నిర్వహిస్తుంటే అణగదొక్కేయత్నం, ప్రత్యామ్యాయత్నం చేయడం దుర్మార్గమని, ఎంతకాలం వారిచేత నిర్వహిస్తారని సూరా ప్రశ్నించారు.గత ప్రభుత్వాల హయాంలో అంగన్‌వాడీ కార్యకర్తల జీతం 10500రూపాయలుండగా నేడు కేవలం 11500రూపాయలు మాత్రమే ఉందని, తెలంగాణాలో 13500రూపాయలుండగా వారికి 18వేలరూపాయలుగా ఇస్తామని అక్కడి ప్రభుత్వం ప్రకటించిందని, కానీ మనరాష్ట్రంలో మాత్రం వారు ఉద్యమించినా స్పందించకపోగా అణచివేత చర్యలకు పూనుకోవడం శోచనీయమని భాస్కరరెడ్డి పేర్కొన్నారు. కనీసవేతనాలివ్వాలని, సమానపనికిసమానవేతనం ఇవ్వాలని కోరడం, ఆశించడం తప్పా, కోర్కెల సాధనకు శాంతియుతంగా ఉద్యమించడం నేరమా అని కూడా సూరా ప్రశ్నించారు. ఇప్పటికైనా వారి న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని, వారు ఉద్యమం సాగించినంతకాలం తాను మద్దతిస్తానని సూరా భాస్కరరెడ్డి పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ సంధాని, జెవివి జిల్లా నాయకుడు వేము పెంచలయ్య, స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల పేరెంట్స్‌కమిటీ చైర్మెన్, జెవివి అధ్యక్షుడు, నియోజకవర్గ ప్రవేటు టీచర్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున తదితరులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెచేస్తుండగా ప్రభుత్వం ఏమాత్రం కనికరించకపోవడం, ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకుడు గద్దర్‌బాబు , అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్‌టైటిల్ చట్టల

# అనర్థదాయకం -న్యాయవాది శేషారెడ్డి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం రూపొందించిన ల్యాండ్‌టైటిల్‌యాక్ట్2023 అత్యంత అనర్థదాయకమైనదని ఆత్మకూరుకుచ చెందిన సీనియర్ న్యాయవాది కె.వి.శేషారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సెషన్స్‌కోర్టు ఆవరణలో ఆత్మకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ల్యాండ్‌టైటిల్‌యాక్ట్ గురించి చర్చించేలా సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో కె.వి.శేషారెడ్డి ప్రసంగించారు. ఈ చట్టం వలన కలిగెడి లాభనష్టాల గురించి సంపూర్ణంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భూమి యాజమాన్యహక్కులు నిర్ధారించేందుకు కొత్త కమిటీలు ఏర్పాటు చేశారని, భూమికి సంబంధించిన ప్రతి అంశాన్ని కమిటీకి రైతులుకానీ, ప్రజలు కానీ నివేదించాలని, అలా చేయకుంటే భూమిహక్కు ప్రశ్నార్థకంగా మారుతుందని శేషారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటివరకు వివాదంలో లేని భూములు కూడా వివాదాస్పదమయ్యే అవకాశం ఉందని, ప్రజలు ఈ అంశాన్ని గుర్తించాలని ఆయన కోరారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ కోసం కేంద్రప్రభుత్వ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈచట్టాన్ని తెచ్చిందన్నారు. ఈచట్టం వలన సామాన్య ప్రజలు వారి భూహక్కులు కమిటీల పర్యవేక్షణలో ఉండాల్సి వస్తుందని ఆయన వివరించారు. ఈచట్టం వలన ప్రజల్లో విబేధాలు తలెత్తే పరిస్థితి ఉంటుందని, ఈచట్టం గురించి ప్రజల్లో ముమ్మరంగా చర్చ జరాగాల్సిన అవసరం ఉందని శేషారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈచట్టాన్ని నిరోధించేలా ప్రజాపోరాటాలు నిర్మించాల్సి ఉంటుందని, రైతుసంఘాలు, రాజకీయ



పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. కరపత్రాలు, సదస్సుల ద్వారా ప్రజలను చైతన్యపరచాలన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు షేక్ నజీర్, ఏ.మధుసూధనరావు, తెలుగుమహిళ నాయకురాలు, రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, పలువురు వివిద ప్రజాసంఘ ప్రతినిధులు, విద్యావంతులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆటల పోటీలను ప్రారంభించిన కావ్య క్రిష్ణారెడ్డి.





**కావలి: మేజర్ న్యూస్** కావలి పట్టణంలో బుధవారం కావలి మున్సిపల్ పార్కు దగ్గర ఉన్న షాదీ మంజల్ ఆవరణంలో వికలాంగుల ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి వికలాంగుల రాష్ట్ర నాయకులు మరియు 16వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకట్రావు ఆహ్వానం మేరకు మేరకు హాజరయ్యారు. అనంతరం పోటీలో పాల్గొను వికలాంగులను పరిచయం చేసుకున్నారు. పోటీలను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. క్రీడలను తిలకించారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి వికలాంగుల మానసిక ఉల్లాసం కోసం అప్పుడప్పుడు ఎటువంటి ఆటలు పోటీలు నిర్వహించడం వారికి బహుమతులు అందచేసినప్పుడు వారిలో ఉత్తేజం మరియు పట్టుదల పెరుగుతుందని గెలవాలి అనే ఆలోచన మరియు తపన ఉంటాయని ఆయన తెలిపారు. ఈ క్రీడలు నిర్వహించిన మండల వెంకట్రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమము.

**బోగోలు మేజర్ న్యూస్:-**పర్యావరణ నెట్వర్క్ సహకారంతో అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షురాలు జి. బాల శైలజ ఆధ్వర్యంలో బోగోలు మండలం విశ్వనాధరావు పేట అక్షయ ఉమెన్స్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ కార్యాలయంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమము జరిగింది, పై కార్యక్రమంలో ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ ని వాడకం నిషేధించాలని ఆయన పిలుపునిచ్చారు, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన పర్యావరణానికి కలిగే ముప్పు అంతా ఇంతా కాదని ఆయన అన్నారు,జెడ్పీపి బాయ్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ ఠాగూర్ మాట్లాడుతూ మనిషి యొక్క రోజువారీ కార్యకలాపాలలో బ్యాగులు ముఖ్యమైన వస్తువులు,అందువల్ల వాటి నిరంతర కంటే ప్లాస్టిక్ సంచులు ఆధికముగా ఉపయోగిస్తున్నారు,వీటిని అరికట్టాలని ఆయన అన్నారు, సంస్థ అధ్యక్షురాలుజి.బాల శైలజ మాట్లాడుతూ జీవిత చక్రంలో పర్యావరణంపై వాటి ప్రభావాన్ని హైలైట్ చేయడానికి అందుబాటులో ఉన్న కొన్ని ప్రత్యామ్నాయాలను



ఏర్పరచుకోవాలని ప్లాస్టిక్ సంచులు కాగితపు సంచులు, టోట్ బ్యాగ్లు,జనపనార సంచులు,ఉన్ని సంచులు మరియు అధోకరణం చెందే ప్లాస్టిక్ సంచుల రూపంలో వినియోగించాలని ఆమె అన్నారు,పై కార్యక్రమములలో శ్రీనివాసులు, జీ.రమణ ప్లాస్టిక్ కవర్లు నిషేధం పై అవగాహన కల్పించారు.

# శోభాయాత్ర విజయవంతం చేయండి...

### పీఠాధిపతులు. శ్రీ రాజరాజేశ్వరానంద స్వామి

**సంగం. మేజర్ న్యూస్.** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంఘం శివాలయం లో ఈనెల 25వ తేదీన జరగబోయే హిందూ ధార్మిక సమ్మేళనం,భజన బృందాలతో శోభాయాత్ర నగర సంకీర్తనను వేలాదిమందిగ తరలివచ్చి విజయవంతం చేయాలని శ్రీ రాజరాజేశ్వరి దేవి, సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థాన పీఠాధిపతులు శ్రీ రాజేశ్వరనంద స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రాజరాజేశ్వరి దేవి గుడిలో ఆయన విలేకరులతో తో మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన హిందూ ధార్మిక సమ్మేళనం, శివాలయములో జరుగుతుందని జిల్లా నలుమూలల నుంచి ఎక్కువ సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఆయన తెలియజేశారు. 25వ తేదీ సోమవారం 9గంటలకు,భజన కార్యక్రమాలు,గీత పారాయణం, నగర సంకీర్తన శోభాయాత్ర, సభా కార్యక్రమం, అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానం సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా గ్రామ, గ్రామాన దేవాలయాల కేంద్రంగా హిందూ ధర్మ ప్రచారంచేస్తూ. ప్రజలలో ధార్మిక సామాజిక చైతన్యం కలిగిస్తామని అన్నారు. హిందూ మిత్రుల కోసం ఈ పనిని మరింతవేగవంతం చేస్తూ పెద్ద ఎత్తున మండల స్థాయిలో "హిందూ ధార్మిక సమ్మేళనాలు" నిర్వహించాలని పుజ్యా స్వామిజీలు,ధార్మిక పెద్దలు నిర్ణయించినారు.అని అన్నారు.జనవరి 22వ తేది 2024 సం,న మన ఆరాధ్య దైవమైన శ్రీరామ చంద్రుని ఆయోధ్యలో భవ్యమైన నిర్మాణంపూర్తి చేసుకుని విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న శుభఘడియలు



పురస్కరించుకొని దేశమంతటా గ్రామ గ్రామాన ధార్మికచైతన్యం కలిగించాలని,కోరారు. హిందూ సమాజంలో విశ్వాసం నింపడానికి ఈ హిందూ ధార్మిక సమ్మేళనాలను ఏర్పాటుచేయడం జరిగినది అన్నారు. సమ్మేళనాలు విజయవంతం చేయడంలో గ్రామం నుండి దేవాలయాలు కేంద్రంగా భజనబృందాలు, దేవాలయ కమిటీలు, వినాయక మండప కమిటీలు, అయ్యప్ప మాలధారణ గురుస్వాములు మరియుశిష్యబృందాలు, ఆధ్యాత్మిక పారాయణ బృందాలు, శ్రీవారి సేవకులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల పెద్దలు, వివిధ హిందూ ధార్మిక సంఘాల కళాకారులు ఇలా ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున ధార్మిక సమ్మేళనంలో పాల్గొందాం. అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలనందించి విజయవంతం చేయగలరనికోరారు. ఈ కార్యక్రమంలో సంగం మండల ధర్మ ప్రచారక్ ఏ. శ్రీనివాసులు,మండల కమిటీ సభ్యులు,బండి వెంగయ్య, స్వామీజీలు కృష్ణానంద స్వామి,మోహన్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# సాయి దర్బార్‌లో శ్రీ దత్త జయంతి ఉత్సవములు.

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని సాయి దర్బార్ లో శ్రీ దత్త జయంతి ఉత్సవములు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం నాడు హరినాథ్ వారిచే ప్రవచనములు చెప్పబడినవి. శ్రీ గురు చరిత్రలోని 10 వ అధ్యాయం నుండి,21 అధ్యాయంలోని ఆధ్యాత్మిక విషయములను, నృసింహ సరస్వతి లీలలు వివరింపబడినవి. ఈ ప్రవచనములు సాయి దర్బార్ నందు 26-12-2023 వరకు చెప్పబడును. కావున భక్తులందరూ ఈ కార్యక్రమమునకు విచ్చేసి స్వామివారికి పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి భరద్వాజ సత్సంగా బృందం, తదితరులు పాల్గొన్నారు.

### ఇరుముడి కార్యక్రమానికి హాజరైన పసుపులేటి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం అల్లిగుంటపాలెం గ్రామంలో బుధవారం జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు పసుపులేటి సుధాకర్ హాజరయ్యారు. అనంతరం గ్రామస్తులు పసుపులేటి కి మేళతాళాలతో సుధాకర్ ఘనంగా ఆహ్వానించారు అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి టీం మరియు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించండి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా మండల స్థాయి అధికారులు త్వరగతిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరి మురళికృష్ణా రెడ్డి కోరారు.మండలంలోని పెళ్లకూరు మిట్ట నందు గల చాగణం లలితమ్మ భాస్కరావు మెమోరియల్ ట్రస్ట్ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె సురేష్ బాబు ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ పాల్గొన్నారు.ఈ మేరకు మండలంలోని ప్రజలు వారి సమస్యలను అర్జీ రూపంలో ఆయా శాఖల అధికారులకు అందచేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా అడుగులు ముందుకు వేశారని వారు తెలిపారు.ఇందులో భాగంగా మండలంలో జగనన్న సురక్ష జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఎంతో మంది ప్రజలకు మేలు జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, తహసీల్దార్ రామయ్య, వైద్యాధికారి ఉమా, వ్యవసాయ శాఖ అధికారి జి. ప్రవీణా,నాయకులు లింగం నాయుడు,కట్టా బాలసుబ్రమమణ్యం, ఎల్లు మోహన్, సాగి జితేంద్ర,అట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### డీకే డబ్ల్యూ కాలేజీలో పరవస్తు చిన్నయ సూరి జయంతి వేడుకలు.



**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** నెల్లూరులోని డీకే డబ్ల్యూ ప్రభుత్వ కళాశాలలో పరవస్తు చిన్నయ సూరి 216 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గిరి మాట్లాడుతూ తెలుగు జాతి గుర్తుంచుకోదగిన మహానుభావుడు పరవస్తు చిన్నయసూరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరంలోని అనేకమంది కవులు, కళాకారులు, కళాశాల అధ్యాపకులు, పాల్గొన్నారు.

# మస్టర్ను తనిఖీ చేసిన కావలి మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్.



**కావలి మేజన్ న్యూస్:** కావలి పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న కావలి మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ పారిశుద్ధ్య కార్మికుల మస్టర్ మీద ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా బుధవారం ఉదయం 5 గంటల నుండి ప్రతి మస్టర్ను తనిఖీ చేశారు. అనంతరం ఎక్కడ ఏ మాస్టర్లో అయితే పారిశుద్ధ్య కార్మికులు వచ్చి హాజరై విధులకు దుమ్మా కొడుతున్న వారి వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, కావలి పట్టణముని ఒక సుందరమైన ప్రాంతముగా మరియు కాలుష్య రహిత కావలి గా చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలని అలాగే పారిశుద్ధ్య కార్మికులు ఉండవలసినంత మంది లేకపోవడం వల్ల అక్కడక్కడ పారిశుద్ధ్య లోపం జరుగుతుందని త్వరలోనే కొత్త కార్మికులను నియమించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అలాగే ప్రజలు కూడా ఇంటి పక్కన చెత్తను తీసుకొచ్చి డ్రైనేజీలో వేస్తే జరిమానాలు ఉంటాయని తెలిపారు. సకాలంలో ఇంటి పన్నులు, చెత్త పన్నులు చెల్లించి కావలి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ప్రజలను కోరారు. ప్రతి ఒక్క పారిశుద్ధ్య కార్మికులు క్రమంగా విధులకు హాజరుకావాలని తెలిపారు. విధులకు హాజరయ్యి పని చేయకుండా ఉండే కార్మికులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే రాకపోయినా మస్టర్ కు వచ్చినట్లు హాజరు వేసే బాధ్యులపై కూడా చర్యలు ఉంటాయని తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

# అంగన్వాడి కార్మికుల భిక్షాటన.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** అంగన్వాడి కార్మికులు చేపట్టిన సమ్మె 9వ రోజు, చేరుకోవడంతో నాయుడుపేట సుందర్ రామిరెడ్డి భవన్ నుండి అంబేద్కర్ బొమ్మ వరకు అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి బిక్షాటన చేస్తూ ప్రభుత్వ విధానాలు నశించాలని నినదించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి నెలవల శ్యామలమ్మ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నా అంగన్వాడి కార్యకర్తలకు ఇచ్చిన హామీలను విస్మరించాడని గత్యంతరం లేక సమ్మె బాట పట్టామని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తున్న సమయంలో నేను ఉన్నాను నేను విన్నాను అని చెప్పి అంగన్వాడి అక్క చెల్లెమ్మలకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని మాయమాటలు చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు చాపల వెంకటేశ్వర్లు శివకవి ముకుందా లు మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. మాట తప్పును మడమ తిప్పును అని నాడు పాదయాత్రలో చెప్పి నేడు అంగన్వాడి కోరికల్ని మేం పరిష్కరించలేము అని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. తక్షణం



ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేసే విధంగా ప్రయత్నం చేయాలని లేనిచో అన్ని రాజకీయ పార్టీల సహకారంతో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు అంగన్వాడి కార్మికులతో చెలగాటమాడితే వైసీపీ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు మహేష్ బాబు, అంగన్వాడీ నాయకురాలు మేరీ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# క్లాట్ యాప్ పై అవగాహన కార్యక్రమం-ఏపీ డి గాయత్రి దేవి



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం ఉదయగిరి క్లస్టర్ పరిధిలోని సీతారాంపురం ఉదయగిరి దుత్తలూరు వరికుంటపాడు వింజమూరు కలిగిరి కొండాపురం మండలాలకు సంబంధించిన ఏపీవోలు టిఏలు బి ఎఫ్ టి లు ఈసీలు మరియు ఎఫ్ఏ లకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఎంపీడీవో ఎం రాజేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి క్లస్టర్ ఏపీ డి గాయత్రీ దేవి హాజరయ్యారు ఈ సందర్భంగా మేము మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ సంవత్సరం అనుమతించిన కొత్త పనులు అమృత సరోవర్ మండలానికి ఐదు పనులు మినీ అమృత సర్వోవర్స్ మండలానికి 50 పనులు రైతుల పొలాలలో ఏర్పాటు చేసే ఫారం పౌండ్స్ 500 పనులు పండ్ల తోటలు పెంపకానికి 200 ఎకరాలు దీనిలో ఎస్సీ ఎస్టీ వర్గాలకు 50% రాయితీ అలాగే పశువుల షెడ్ల ఏర్పాటుకు మండలానికి 25 వంతున అనుమతించినట్లు ఆమె తెలిపారు కొత్త పనులను క్లాట్ యాప్ ద్వారా చేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిఐఎస్టి టీం సుధాకర్ అన్ని మండలాల ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన నవజీవన్ సంస్థ.

**నాయుడుపేట,(మేజర్ న్యూస్):** నాయుడుపేట నవజీవన్ సంస్థ యాజమాన్యం వారు బ్రిడ్జ్ స్టోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో బుధవారం నాయుడుపేట,దొర వారిసత్రం,సూళ్లూరుపేట,వెంకటగిరి మండలాల్లోని 100 మంది వరద బాధితులకు రూ" 2,200/- విలువచేసే బియ్యం,పప్పు,చింతపండు ఎండు మిరపకాయలు,బెల్లం,వంటి 18 రకాల నిత్యవసర సరుకులు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విపత్కర పరిస్థితిలో తమ సంస్థ ఎల్లప్పుడూ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తుంద న్నారు.సామాజిక సేవ కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలకు సామాజిక స్పృహ కలిగిస్తున్నా మన్నారు.నవజీవన్ సంస్థ అందించే సేవా కార్య క్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో నవజీవన్ సంస్థ



వ్యవస్థాపక అధ్యక్షులు కే.సహదేవయ్య, బ్రిడ్జ్ స్టోన్ సి.ఎస్.ఆర్ మెంబర్ వైభవ్,మంజునాథ్,నాయుడుపేట నవ జీవన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ,సిబ్బంది మంజుల,హరిత, కవిత,సుప్రజ,కీర్తి, నందిని తదితరులు పాల్గొన్నారు.

## సంగం కె ఎం కేఫ్ లో టీ తాగిన మేకపాటి..



**సంగం.మేజర్ న్యూస్.** సంగం లో ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి బుధవారం సందడి చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నుండి ఆత్మకూరు వైపు వెళ్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్థానిక జాతీయ రహదారిపై ఉన్న కె ఎం కాఫీ కేఫ్ వద్ద ఆగి సరదాగా టీ తాగి నాయకులతో ముచ్చటించారు.ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అక్కడ ఆగుతారన్న సమాచారంతో ముందుగానే అక్కడ చేరుకున్న రైతులు కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువ కింద ఉన్న తమకు సాగునీరు అందడం లేదని ఎమ్మెల్యేకువివరించారు. రైతుల సమస్యను విన్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వెంటనే కావాలి కాలువ ఏఈ రమణయ్య ను అక్కడకి పిలిపించుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగునీటిని అందించాలని ఏఈ కు సూచించారు. అనంతరం వైసిపి నాయకులతో కలిసి కాఫీ తాగి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులుకె. రఘునాథరెడ్డి గాంధీజన సంఘం సర్పంచ్ చందన్.కుమార్,దేవాలయ చైర్మన్. పెరుమాళ్ళ రవీంద్రబాబు,వైసిపినాయకులు ఊటుకూరు జనార్దన్ రెడ్డి, అక్కలనేని మల్లికార్జున రావు,ముస్లిం మైనార్టీ నాయకులు జహంగీర్,సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్,అంజి పాల్గొన్నారు.

## వైసిపి సమన్వయకర్త క్యాన్వాయిని అడ్డుకున్న అంగన్వాడి కార్యకర్తలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగనవాడీలు గడిచిన తొమ్మిది రోజుల నుంచి సమ్మెలో పాల్గొంటూ ఉద్యమాన్ని ఉద్రుతం చేస్తున్నారు ధర్నాలు ర్యాలీలు వంటావార్పులతో మానవహారంతో ఓరెత్తించారు తమ సమస్యను పరిష్కరించే అంతవరకు నిరసన కొనసాగిస్తామని అంగన్వాడీలు పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నుండి భిక్షాటనకు విచ్చేసిన సందర్భంలో బంగ్లా సెంటర్ కు రాగానే ఉదయగిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కాన్వాయ్ వస్తున్న సందర్భంలో అంగన్వాడీలు ఒకసారిగా కాన్వాయ్ కు అడ్డుపడ్డారు దానితో మేకపాటి రాజగోపాల్ రెడ్డి కారు దిగి అంగన్వాడి యూనియన్ నాయకురాలు శారదాతో మాట్లాడారు ఈ సందర్భంగా శారద రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను పరిష్కరించకపోగా అధికారుల చేత అంగన్వాడి కేంద్రాలను తాళాలు పగలగొట్టి స్వాధీన పరుచుకోవడం దారుణం అన్నారు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు తాము ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పావని వసుంధర సిఐటియూ కార్యదర్శి భాస్కర్ రెడ్డి సిఐటియూ గౌరవ అధ్యక్షుడు కామాక్షయ్య మమత సీతాదేవి తదితరులు పాల్గొన్నారు

## తాళాలు పగలగొట్టి అంగన్వాడీ కేంద్రాల ఓపెన్

**విడవలూరు మేజర్ న్యూస్.** అంగన్వాడి కార్యకర్తల నిమిషంలో భాగంగా గత కొంతకాలంగా మూతపడిన అంగన్వాడి కేంద్రాలను బుధవారం రెవెన్యూ పంచాయతీ సచివాలయ అధికారులు ఓపెన్ చేశారు ఈ సందర్భంగా కార్యదర్శి ఉదయ్ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు నిరసనలు కారణంగా కొన్ని రోజులుగా అంగన్వాడి కేంద్రాలు మూతపడ్డాయని దీంతో చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం అం దక ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది రమ్య మౌనిక దివ్య తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా విద్యార్థి విభాగ జిల్లా ఉపాధ్యక్షుడిగా పెంచలనాయుడు

## - సీఎం జగన్, మంత్రి కాకానిలకు ధన్యవాదాలు



**నెల్లూరు ,మేజర్ న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగ జిల్లా ఉపాధ్యక్షుడిగా పెంచలనాయుడు ను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. వైసీపీలో విశేష సేవలు అందించిన దానికిగాను ఆయనకు ఈ గుర్తింపు లభించింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో 2015 నుంచి 2023 వరకు ఆయన విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా గుర్తింపు పొందిన గున్నపునేని పెంచలనాయుడుకు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులు అవ్వడం పట్ల వైకాపా శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఆయనకు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు.

**– సీఎం జగన్, మంత్రి కాకానికి ధన్యవాదాలు**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవి పొందిన గున్నపనేని పెంచలనాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. తనకిచ్చిన పదవికి న్యాయం చేస్తానని, పార్టీ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టంను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని విన్నపం .

**ఈ చట్టం అమల్లోకి వస్తే ఏ కోర్టులోనూ సివిల్ కేసులు దాఖలు చేయడానికి వీలుండదు .**

**563 కోర్టుల్లో చేయలేని పనిని 26 ట్రిబ్యూనల్స్ ఎలా పరిష్కరిస్తాయో అర్థం కావడం లేదు.**



V.SAIRAM(VSR),ADVOCATE

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** అక్టోబర్ 31 నుండి అమల్లోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం (ఏ.పి.ల్యాండ్ టైటిలింగ్ చట్టం 27/2023) జి.వో.నెంబర్ 512 చిన్నకారు, సన్నకారు బడుగు బలహీన రైతులకు ముప్పు ఉంటుందని భావిస్తున్నాము అందువలన్ దీనిపై న్యాయవాదులు మైన మేము కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాము.ప్రజల స్థిరాస్థుల విషయంలో వివాదాలు ఏర్పడినప్పుడు ఆ వివాదాలను పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధి నుండి తప్పించి ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లా స్థాయి ట్రిబ్యూనల్స్‌కు అధికారానివ్వడం, ట్రిబ్యూనల్ ఉత్తర్వులుపై నేరుగా హైకోర్టుకు మాత్రమే అప్పీలు చేసుకునే అధికారాలు ఇవ్వడం సామాన్యులకు భారం మరియు అధిక ఖర్చు తో కూడుకొన్న విషయం. సామాన్యులు హైకోర్టులో పిటిషన్ వేసుకోవడమంటే చాలా డబ్బు ఖర్చు పెట్టడమే కాకుండా చాలా ప్రయాస పడాలని, ఇది దాదాపు అసాధ్యమని మా అభిప్రాయం ఈ చట్ట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నియమించే ల్యాండ్ టైటిలింగ్ అధికారి నమోదు చేసే హక్కు రిజిస్టరులో ఒక్కసారి భూహక్కు దారుడు పేరున నమోద్కెన తరువాత ఎవరికైనా అభ్యంతరముంటే జాయింట్ కలెక్టరు నేతృత్వంలో జిల్లా స్థాయిలో ఏర్పాటయ్యే రెవెన్యూ ట్రిబ్యూనల్లోనే తేల్చుకోవలసి ఉంటుంది.చిన్న, సన్నకారు రైతులు రెవిన్యూ అధికారుల తప్పుల వలనే వారి భూహక్కులను కోల్పోతూ కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు , మళ్లీ ఆ అధికారులకే భూములకు శాశ్వత హక్కులను కల్పించడానికి ఈ చట్టం ద్వారా అధికారాలను కట్టబెట్టడం అదే శాశ్వతం అనడం చాలా అన్యాయం కేవలం చిన్న, సన్నకారు రైతులు, దళిత, గిరిజన భూములను కబ్జా చేయడానికి ఈ భూహక్కుల చట్టం అవకాశమిస్తోందని వెల్లడించారు. ఈ చట్టం అమల్లోకి వస్తే ఇప్పటి వరకు భూములకు ఉన్న 30 రకాల రికార్డులు (ఉదాహరణకు పట్టాదారు పాస్ బుక్, టైటిల్ డీడ్, అడంగళ్, 1బి లాంటివి) లకు విలువ లేకండా పోతాయి.

ఈ చట్టం అమల్లోకి వస్తే ఏ కోర్టులోనూ సివిల్ కేసులు దాఖలు చేయడానికి వీలుండదు . వీటి స్థానంలో ప్రతి జిల్లా కేంద్రంలో ఒక్కో ట్రిబ్యూనల్ చొప్పున 26 ట్రిబ్యునల్‌లలో కేసులను త్వరితగతిన పరిష్కస్తామని ప్రభుత్వం చెప్పడం ఆశ్చర్యంగా ఉంది . 563 కోర్టుల్లో చేయలేని పనిని 26 ట్రిబ్యూనల్స్ ఎలా పరిష్కరిస్తాయో అర్థం కావడం లేదు.ఈ కొత్త చట్టం ప్రకారం మనకు అందుబాటులో ఉన్న కోర్టులో కేసు వేయడానికి వీలులేదని ఈ చట్టంలో నిబంధన ఉండటం రాజ్యాంగ వ్యతిరేకమని నా వ్యక్తిగత అభిప్రాయం.ఈ నిబంధన వల్ల చిన్న, సన్నకారు రైతులు తమకు ఉండే కొద్దిపాటి భూముల విషయంలో వారి హక్కును నిర్ధారించుకోవడానికి అవకాశం లేక శాశ్వతంగా భూమిని కోల్పోవలసి ఉంటుంది.ఈ చట్టం వలన చిన్న, సన్నకారు రైతుల భూములు, భూస్వాముల చేతుల్లోకి వెళ్ళిపోయే అవకాశం ఉంది, కనుక ఈ చట్టం ప్రమాదం న్యాయవాదులకే కాదు, సన్న, చిన్న కారు, దళిత, గిరిజన, పేద వర్గాలకు ప్రమాదకరం.కాబట్టి ఈ చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని నా మనవి..... సాయిరాం విప్పరపల్లి, న్యాయవాది.

# మెన్ డబుల్స్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరణ-రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకనాథ్.

**నెల్లూరు స్పోర్ట్స్ మేజర్ న్యూస్:**నెల్లూరు జిల్లా నాన్ మెడలిస్ట్ ఓపెన్ మెన్ డబుల్స్ టోర్నమెంట్ బ్రోచర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముక్కాల ద్వారకనాథ్ మాట్లాడుతూ డిసెంబర్ నెల 24 వ తారీకు ఆదివారం రోజున మెన్ డబుల్ టోర్నమెంట్ నవాబుపేటలోని నెల్లూరు క్లబ్ నందు జరుగునని తెలిపారు.ఈ యొక్క టోర్నమెంట్ కు 18 సంవత్సరముల నుండి, 55 సంవత్సరంల పైన వరకు పాల్గొనవచ్చని తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి పోటీలు ప్రారంభమగును ఆని అన్నారు. పాల్గొనే వ్యక్తులు ఈనెల 23వ తారీకు వరకు ఎన్రోల్మెంట్ చేసుకోగలరు ఆని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి, రామలింగారెడ్డి, చంద్రారెడ్డి శివారెడ్డి, షమ్మెర్, నారాయణ రావు, రత్నాకర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరములకు 9966682000 సంప్రదించగలరు.



# కూర్ రామ్ సింగ్ తో భేటీ అయిన విజయన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఎ.పి.ఈ.ఆర్.సి) మెంబర్ ఠాకూర్ రామ్ సింగ్ ఓ వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు నెల్లూరు విచ్చేసిన సందర్భంగా మినర్వా గ్రాండ్ హెూటల్ లో వారిని మర్యాదపూర్వకంగా కలిసిన సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.సోమశేఖర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, మధు,కిరణ్ మరియు అసిస్టెంట్ ఇంజనీర్స్ లక్ష్మీబాయ్ , దామోదర్ రెడ్డి,ప్రసాద్, విజయ్, సుధాకర్, చిన్నయ్య, గోపి, నస్రుళ్ల తదితరులు ఉన్నారు

# అండర్‌పాస్‌లు, ఫ్లై ఓవర్లను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు

## రాజ్యసభలో ప్రశ్నించిన వీపీఆర్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** రాజ్యసభ సభ్యులు, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజ్యసభలో జాతీయ రహదారుల అంశంపై ప్రశ్నించారు. 2019లో ఎన్.హెచ్.ఎ.ఐ(జాతీయ రహదారు ల ప్రాధికార సంస్థ) ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా గొలగమూడి జంక్షన్, చింతారెడ్డిపాలెం జంక్షన్ల వద్ద రెండు వెహికల్ అండర్ పాసులు, బుజబుజనెల్లూరు వద్ద రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ఏదైనా ప్రతిపాదన ఉందా, అయితే, పైప్రాజెక్టులపై ఎన్.హెచ్.ఎ.ఐ సర్వే పూర్తి చేయడంలో జాప్యానికి గల కారణాలు, సర్వేను ఏ తేదీలోగా పూర్తి చేస్తారు, ఎన్.హెచ్.ఎ.ఐ. డీపీఆర్‌ను ఎప్పుడు ప్రారంభిస్తుంది? అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లను ఎప్పటిలోగా పూర్తి చేస్తుందన్న వివరాలను కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ శ్రీరామ్ గడ్కరీ సమాధానమిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా గొలగమూడి జంక్షన్, సుందరయ్య కాలనీ జంక్షన్ మరియు బుజబుజనెల్లూరు వద్ద ఎన్ హెచ్-16లో అభివృద్ధి పనులను ఇప్పటికే గుర్తించామన్నారు. గొలగమూడి జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ నెల్లూరు టీ జంక్షన్(బుజబుజనెల్లూరు) వద్ద ఫ్లైఓవర్ మరియు సుందరయ్య కాలనీ జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు మంజూరయ్యాయన్నారు. అయితే చింతారెడ్డిపాళెం జంక్షన్‌లో వెహికల్ అండర్ పాస్ నిర్మాణ ప్రతిపాదన పరిశీలనలో లేదని వివరించారు.